




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

ఆదివారం,
అక్టోబరు 12, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## సుప్రీంను ఆశ్రయించనున్న
# రాష్ట్ర ప్రభుత్వం

### స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై సర్కారు నిర్ణయం

- ఉన్నత న్యాయస్థానం తీర్పు క్షుణ్ణంగా పరిశీలన
- సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, న్యాయ నిపుణుల విస్తృత చర్చలు
- రేపు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయం
- రిజర్వేషన్లపై కసరత్తు సహా అన్ని విషయాలు వివరించాలన్న సీఎం
- త్వరలో జరిగే కేబినెట్ భేటీ ఎజెండాలో బీసీ రిజర్వేషన్లు

**సుప్రీంలో ఎలాంటి తీర్పు వస్తే ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించే చాన్స్**



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలకు సంబంధించిన జీవోలు 9, 41, 42లను నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్న ఈ అంశంపై సోమవారం సర్వోన్నత న్యాయస్థానంలో పిటి షన్ వేయనుంది. హైకోర్టు తీర్పు దరిమిలా తదుపరి కార్యాచరణపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రులు, న్యాయ నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు అన్ని కోణాల్లో చర్చించాక సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్–ఎల్‌పీ) దాఖలుకే ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్లు అధికారవర్గాల సమాచారం. ఎట్టి పరిస్థితుల్లోనూ దేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కేలా చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు ఆ వర్గాలు చెబుతున్నాయి.

**అన్నీ క్షుణ్ణంగా పరిశీలించాకే..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమశాఖ ఇచ్చిన జీవో నంబర్ 9తో పాటు దాని ఆధారంగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్ల ఖరారుపై పంచాయతీరాజ్ శాఖ జారీ చేసిన జీవోలు 41, 42ల అమలుపై హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఈ నెల 9 నుంచి అయిదు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) జారీ చేసిన నోటిఫికేషన్ కూడా రద్దయిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలోనే హైకోర్టు విధించిన స్టే ఎత్తివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులకు



# టీ స్క్వేర్ ఐకానిక్ బిల్డింగ్‌గా ఉండాలి: సీఎం రేవంత్

హైదరాబాద్: టీ స్క్వేర్ భవనం అనేది ఐకానిక్ బిల్డింగ్‌లా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. దీనికి సంబంధించి నవంబర్ నెల చివరి నుంచి పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. ఈరోజు(శనివారం, అక్టోబర్ 11వ తేదీ) ఐసీసీలో ఏఐ హబ్ టీ సక??్వర్‌పై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రి శ్రీధర్‌బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజేఐఐసీ ఎండీ శశాంక, టీ ఫైబర్ ఒడీ వేణు ప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటి సెక్రటరీ భవేష్ మిశ్రా , ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'టీ స్క్వేర్ నిర్మాణం లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. టీ స్క్వేర్ లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయాలి. టీ స్క్వేర్ 24 గంటల పాటు పని చేయాలి. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో భవనాలను పరిశీలించాలి. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఏఐ హబ్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలిలిఅని సూచించారు.



## అక్టోబర్ చివరినాటికి 'ప్రాణహిత' కొత్త డీపీఆర్

**సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

హైదరాబాద్ : ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనుల పునరుద్ధరణ కోసం సవరించిన సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీని వేగవంతం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను

(మిగతా 2వ పేజీలో)

## భారత్‌తో బంధానికి అత్యధిక ప్రాధాన్యం

- మన భాగస్వామ్యం మరింత బలపడాలి
- అమెరికా రాయబారిగా నియమితుడైన సెర్గియో గోర్ ఆకాంక్ష
- ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ



న్యూఢిల్లీ: భారత్‌తో సంబంధాలకు అమెరికా అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని సెర్గియో గోర్ చెప్పారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలపడాలన్నదే తమ ఆకాంక్ష అని వ్యాఖ్యానించారు. భారత్‌లో అమెరికా రాయబారిగా నిమితుడైన

(మిగతా 2వ పేజీలో)



## డిజిటల్ యుగంలో బాలికల భద్రతకు ప్రమాదం

- భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ ఆందోళన
- ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులు, డీప్‌ఫేక్ వీడియోల వంటి సమస్యల ప్రస్తావన



## ఆమె అలా అనేసి ఉండొచ్చు..

**నోబెల్ దక్కకపోవడంపై స్పందించిన ట్రంప్**

## తెలంగాణలో 4 రోజుల పాటు వర్షాలు

- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాల్లో వర్షం
- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం



## వరంగల్, నల్గొండలో ఇంక్యుబేషన్ కేంద్రాలు



- టీ-హబ్' తరహాలో ఏర్పాటు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం
- 'ఫార్మసీ ఆఫ్ వర్సస్' గా తెలంగాణను మార్చాలన్నదే మా సంకల్పం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

# తెలంగాణలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్

## చట్టబద్ధతలేని జీవోపై ఎన్నికల షెడ్యూల్ ఎలా ప్రకటిస్తారు

## బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**ఓటమి భయంతోనే బీసీ రిజర్వేషన్ల పేరుతో స్థానిక ఎన్నికలను తప్పించుకుంటున్న ప్రభుత్వం**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉండడాన్ని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటమి భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు భయపడుతున్నాడని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆరోపించారు

వార్త మిర్రర్ యాదాద్రి జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకపక్క ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే యూరియా కొరతతో రైతులను ఇబ్బంది పెట్టిన తీరు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు అగ్రవేశాలతో ఉండడం. సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఇచ్చిన ప్రకారంగా ఎన్నికలకు పోతే ఎలాగైనా ఓడిపోతామని భయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తూతూ మంత్రంగా మళ్ళీ తీర్పు ఇచ్చిన కోర్టుని ఎన్నికలను ఆపే విధంగా కుట్రలు పన్ని బిసి రిజర్వేషన్ల అంశాన్ని ఎరగా చూపి స్థానిక ఎన్నికల నుండి తప్పించుకోవడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి బీసీలను బలిపశువును చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,

**బీసీ రిజర్వేషన్ల హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అమలు చేయాల్సింది కాంగ్రెస్ పార్టీ**

చట్టాలకూ విరుద్ధంగా, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వెళ్లి ఆ నేపాన్ని బిఆర్ఎస్ పై నెట్టేందుకు బురద చల్లెందుకు ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేషాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చట్టబద్ధతలేని జీవో ద్వారా ఎన్నికల షెడ్యూల్ ఎలా ప్రకటిస్తారని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం కోర్టులో వాదించినట్లు గవర్నర్ దగ్గర బీసీ రిజర్వేషన్ బిల్లు మూడు నెలల పెండింగ్ లో ఉంటే ఆ బిల్లు పాస్ అయినట్టే అని వాదించారు కదా.! మరి ఆ బిల్లు ఆధారంగానే షెడ్యూల్ ఇచ్చి ఉంటే బాగుండేదని ఇక్కడ బీసీ సమాజానికి అర్థమవుతుంది మీ చిత్తశుద్ధి ఏంటో అని బిసి సమాజానికి 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు బీఆర్ఎస్ కు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. రేవంత్ రెడ్డి తమ రాజకీయ స్వలాభం కోసం బీసీల మనోభావాలతో ఆటలాడుకుంటే సహించబోమని అన్నారు

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల తిరుగుబాటు తప్పదు**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించకుంటే బీసీల తిరుగుబాటు తప్పదని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హెచ్చరించారు

# వరంగల్, నల్గొండలో ఇంక్యూబేషన్ కేంద్రాలు

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణను "ఇన్నోవేషన్ హబ్" గా మార్చాలన్నదే తమ సంకల్పమని, వరంగల్, నల్గొండలోనూ టీ-హబ్ తరహాలో ఇంక్యూబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లుగా వివరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను గ్లోబల్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ హబ్ గా మాత్రమే కాకుండా 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గానూ మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. రీసెర్చ్ ను మార్కెట్‌కు, పాలసీని రోగికి అనుసంధానించే సమగ్రమైన 360 డిగ్రీల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 18 నెలల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.54వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. డాక్టర్ల కంటే వేగంగా రోగాలను నిర్ధారించినా, అనుభూతి చెందే మనసును మాత్రం ఏ యంత్రం భర్తీ చేయలేదన్నారు. దేశంలో తమ అనుభవాన్ని 'నాలెడ్జ్ ఇన్వెస్ట్ మెంట్'గా పెట్టేందుకు ముందుకు రావాలని ప్రవాసీ భారతీయ నిపుణులకు విజ్ఞప్తి చేశారు. పేటెంట్లను కాకుండా మీ ఆవిష్కరణ వల్ల ఎంత మందికి మేలు జరిగిందన్నదే చరిత్ర గుర్తుంచుకుంటుందని యువ ఇన్నోవేటర్స్ కు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, డా.బి.ప్రభా శంకర్, రాంప్రసాద్ రెడ్డి, ప్రద్యుమ్న, డా.తామర విజయ్ కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ఆర్.జాస్తి, రాజేశ్వర్ తోట, ప్రొఫెసర్ జె. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీగా బీసీలు!

## నేడు హైదరాబాద్‌లో కీలక సమావేశం

హైదరాబాద్: రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అంశంలో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ కుల సంఘాలు, మేధావుల నుంచి జేఏసీ ఏర్పాటు డిమాండ్ విన్పిస్తోంది. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓపై హైకోర్టు స్టే ఇవ్వడం, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు బ్రేక్ పడడం లాంటి పరిణామాలను బీసీలు జీర్ణించుకోలేక పోతున్నారు. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటూ కొన్ని సంవత్సరాలుగా వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో చేతికి అందివచ్చిన అవకాశాన్ని. .తాజా పరిణామాలు లాగేసుకున్నట్టు చేశాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని బీసీ వర్గాలు నిర్ణయించాయి. శనివారం రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన బీసీ కుల సంఘాల సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఆదివారం కాచిగూడ లో రాష్ట్రంలోని అన్ని బీసీ కుల సంఘాల ప్రతినిధుల సమావేశాన్ని అత్యవసరంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, బీసీ కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు పాల్గొనను న్నట్లు సమాచారం. ఈ సమావేశం అనంతరం తెలంగాణ వెనుకబడిన తరగతుల ఐక్య కార్యాచ రణ సమితిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో ఈ నెల 14న రాష్ట్ర బంద్‌కు కృష్ణయ్య పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 30 బీసీ అనుబంధ సంఘాలు ఈ బంద్‌లో పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు.

# అక్టోబర్ చివరినాటికి 'ప్రాణహిత' కొత్త డీపీఆర్



ఆదేశించారు. నీటిపారుదల శాఖపై సచివాలయంలో మంత్రి శనివారం సమీక్షించా రు. ఇటీవల తుమ్మిడిహెట్టి, సుందిళ్లను సందర్శించిన అధికారులు సమర్పించిన క్షేత్ర పరిశీలనల నివేదికలను పరిశీలించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా గతంలో నిర్మించిన ప్రధాన కాలువ, ఇతర నిర్మాణాలు చాలావరకు చెక్కుచెదరకుండా ఉన్నాయని, స్వల్ప మరమ్మతుల తర్వాత ఉపయోగించుకోవచ్చని అధికారులు వివరించారు. 71 కి.మీ.లు విస్త రించి ఉన్న ప్రధాన కాలువ నెట్‌వర్క్ ఉపయోగించదగిన స్థితిలో ఉందని, రెండు ప్రధాన అక్విడక్ట్‌లు 70 శాతం పూర్తయ్యాయని అధికారులు నివేదించారు. తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మించి అక్కడి నుంచి సుందిళ్ల బరాజ్ వరకు నీటిని గ్రావిటీతో తరలించొచ్చని ఇంజనీర్లు చేసిన సూచనను ఆయన స్వాగతించారు. దీనితో కొత్త పంప్‌హౌస్ నిర్మించి బహుళ దశల్లో లిఫ్టింగ్ చేయాల్సిన అవసరం ఉండదని అధికారులు వివరించారు. సుందిళ్ల బరాజ్ నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని లిఫ్ట్ చేసుకోవచ్చని అధికారులు మంత్రికి తెలియజేశారు. తుమ్మిడిహెట్టి నుంచి 71 కి.మీ. ప్రధాన కాల్వలో 45 కి.మీ. కాల్వ తవ్వకం పూర్తయిందని, ఇతర పనులూ పాక్షికంగా పూర్తయ్యాయని క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించినట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించి రెండు ప్రత్యామ్నాయాలపై సమగ్ర ప్రతిపాదనలు సమర్పిస్తే నెలాఖరులోగా తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. వచ్చే వారం మళ్లీ సమీక్షిస్తానని, అక్టోబర్ చివరి నాటికి సవరించిన డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన సాగునీటి ప్రాజెక్టుల భూములను గుర్తించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ఉత్పత్తి చేసే విద్యుత్‌ను సాగునీటి పథకాలు, పంపింగ్ స్టేషన్ల నిర్వహణకు ఉపయోగిస్తే పెద్ద మొత్తంలో విద్యుత్ చార్జీలను ఆదా చేయొచ్చని చెప్పారు. బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పదే పదే బద్నాం చేస్తున్నాడని, తమ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు, ఆల్మట్టి ఎత్తు పెంపునకు పూర్తిగా వ్యతిరేకమని మంత్రి ఉత్త మ్ స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు. గోదావరి, కృష్ణాజలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని పునరుద్ఘాటించారు. ధాన్యం దిగుబడిలో తెలంగాణ అరుదైన రికార్డు నమోదు చేసుకోనుందని మంత్రి ఎన్.ఉత్తమ్ చెప్పారు. దేశ చరిత్రలోనే అత్యధికంగా కోటీ 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందన్నారు. ధాన్యం కొనుగోళ్లపై శనివారం సాయంత్రం భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 8,342 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, అందులో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, నల్లగొండ జిల్లా కేంద్రాలలో ఇప్పటికే 1,205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ఈనెల 16న హైదరాబాద్‌లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు నీటిని ఎత్తిపోయకుండా, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు వాడకున్నా, తెలంగాణ వరిసాగులో రికార్డు సృష్టించిందన్నారు. నర్సంపేట ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డికి మాతృవియోగం జరగ్గా.. ఆయనను పరామర్శించేందుకు మంత్రి ఉత్తమ్ శనివారం హనుమకొండకు వచ్చారు. అనంతరం మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులతో కలిసి మీడియాతో మాట్లాడారు.

# గ్లోబల్ మొబిలిటీ హబ్‌గా హైదరాబాద్



శనివారం జరిగిన 10వ 'ఎఫ్ఎంఏఈ నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ పోటీలు -2025'కు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దేశంలోని యువ ఇంజనీర్లు, ఆవిష్కర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

**యువత రేసు కారులా దూసుకెళ్లాలి..**

'మోటార్‌స్పోర్ట్స్ అంటే కేవలం వేగం కాదు, అది తమ సామర్థ్యాలను పరీక్షించుకోవడం, హద్దులను ఛేదించడం, ఎంత దూరం వెళ్లగలమో తెలుసు కోవడం. జీవితంలో యువత కూడా రేసు కారు మాదిరి దూసుకుపోవాలి. అవకాశాల కోసం ఎదురు చూడకుండా వాటిని మీరే సృష్టించుకోవాలి. పెద్ద కలలు కనడం ప్రారంభించిన తర్వాత మీ సొంత సామర్థ్యాన్ని చూసి మీరే ఆశ్చర్యపోతారు'అని కేటీఆర్ ఉద్బోధించారు. రాష్ట్ర ఏర్పాటు సాధ్యం కాదనే సందేహాలను పటాపంచలు చేస్తూ తెలంగాణ సాకారమై, 11 ఏళ్లలో దేశానికి ఆదర్శంగా నిలిచింది'అని కేటీఆర్ పేర్కొన్నారు.

# భారత్‌తో బంధానికి అత్యధిక ప్రాధాన్యం

సెర్గియో గోర్ శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా సంతకం చేసిన చిత్రపటాన్ని మోదీకి బహూకరించారు. రక్షణ, వ్యాపారం, వాణిజ్యం, అరుదైన ఖనిజాలు వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై మోదీ, సెర్గియో చర్చించారు. ఆరు రోజుల పర్యటన నిమిత్తం సెర్గియో శనివారం ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. తొలుత భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తోపాటు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మోదీని కలుసుకున్నారు. సెర్గియోతో మా ట్లాడడం సంతోషంగా ఉందంటూ మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. అమెరికా రాయబారిగా ఆయన నేతృత్వంలో భారత్%-%అమెరికా సమగ్ర వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. భారత ప్రధాని నరేంద్ర మో దీ గొప్ప నాయకుడు, మంచి మిత్రుడు అంటూ డొ నాల్డ్ ట్రంప్ తరచుగా ప్రశంసిస్తుంటారని సెర్గియో గోర్ గుర్తుచేశారు. మోదీతో కీలక అంశాలపై చర్చించానని తెలిపారు. వరుస భేటీల అనంతరం ఆయన మీడియా మాట్లాడారు. రక్షణ, వాణిజ్యం, టెక్నాలజీ, ఖనిజాలు సహా ద్వైపాక్షిక వ్యవహారాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలో భారత్%-%అమెరికాలు మరింత సన్నిహితంగా మారడం ఖాయమని అన్నారు. ఇరుదేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నదే తన ఆకాంక్ష అని ఉద్ఘాటించారు.

# డిజిటల్ యుగంలో బాలికల భద్రతకు ప్రమాదం

## భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ ఆందోళన

న్యూఢిల్లీ: డిజిటల్ యుగంలో బాలికల భద్రత ప్రమాదంలో పడే పరిస్థితులు తలెత్తాయని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్ శనివారం ఆందోళన వెలిబుచ్చారు. ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులు, డీప్‌ఫేక్ వీడియోలు, వ్యక్తిగత డేటా దుర్వినియోగం వంటి సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. వీటి నియంత్రణకు ప్రత్యేక చట్టాల రూపకల్పన అవశ్యమని ఉద్ఘాటించారు. అలాగే విచారణా సంస్థలు, విధాన నిర్ణేతలకు ప్రత్యేక శిక్షణ అవసరమన్నారు. డిజిటల్ గవర్నెర్స్‌లో బాలికల రక్షణకు ప్రధాన ప్రాధాన్యత కల్పించాలని స్పష్టం చేశారు. యూనిసెఫ్ ఇండియాతో కలిసి జువెనైల్ జస్టిస్ కమిటీ (జేజేసీ) ఆధ్వర్యంలో 'భారతదేశంలో బాలిక రక్షణ%-% సురక్షిత, ప్రోత్సహక వాతావరణం' అనే అంశంపై ఇక్కడ జాతీయ వార్షిక భాగస్వామ్య సదస్సు జరిగింది.

# తెలంగాణలో 4 రోజుల పాటు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. శనివారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో... సోమవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# ఆమె అలా అనేసి ఉండొచ్చు..

## నోబెల్ దక్కకపోవడంపై స్పందించిన ట్రంప్

నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరీనా మచాడోకు ఆ గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. అయితే ఆమెకు గతంలో తాను పలు సందర్భాల్లో సహాయం చేశానని ట్రంప్ అన్నారు. అలాగే, తన నాయకత్వంలో ఏడు యుద్ధాలను ముగించానని.. అందుకోసమైనా తనకు నోబెల్ రావాల్సిందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. నోబెల్ శాంతి బహుమతి అందుకున్న వ్యక్తి ఇవాళ నాకు ఫోన్ చేశారు. మీ గౌరవార్థమే నేను ఈ బహుమతిని అందుకున్నానని, మీరు దీనికి అన్నివిధాల అర్హులు అని ఆమె నాతో అన్నారు. అప్పుడు.. అలాగైతే నాకే ఇవ్వండి అని మాత్రం నేను అనలేదు. కానీ, ఆమె అలా అనేసి ఉండొచ్చు.. అంటూ సరదా వ్యాఖ్యలు చేయడంతో అక్కడ నవ్వులు పూశాయి. మరియా కొరీనా మచాడోకు గతంలో ఎన్నోసార్లు నా సాయం అందుకుంది. వెనిజులా సంక్షోభ సమయంలో ఎంతో సహాయం చేశా. ఏదైతేనేం లక్షల మందిని రక్షించా.. అందుకు సంతోషంగా ఉంది" అని ట్రంప్ వైట్‌హౌజ్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే నోబెల్ వస్తుందని చెప్పారు. కానీ అది పెద్ద వ్యవహారం. అయినా నేను ఏడు యుద్ధాలు ఆపాను. అందుకోసమైనా తనకు నోబెల్ శాంతి బహుమతి వచ్చి ఉండాల్సిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. మచాడో తన నోబెల్ బహుమతిని వెనిజులా ప్రజలకు, ట్రంప్‌కు అంకితం ఇచ్చిన సంగతి తెలిసిందే. వెనిజులా ప్రజల బాధలకు, అలాగే మా ఉద్యమానికి ట్రంప్ ఇచ్చిన కీలక మద్దతుకు ఈ బహుమతిని అంకితం చేస్తున్నాను అంటూ ఎక్స్ ఖాతాలో ఆమె ఓ కృతజ్ఞత పోస్ట్ ఉంచారు. అయితే.. ట్రంప్‌నకు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంపై వైట్ హౌస్ భగ్గుమంది . నోబెల్ కమిటీ శాంతికంటే రాజకీయాలను ప్రాధాన్యంగా చూసింది అని విమర్శించింది. ఈ మేరకు వైట్ హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చెంగ్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. అధ్యక్షుడు ట్రంప్ మానవతావాది. ఆయనకు మంచి హృదయం ఉంది. కానీ, నోబెల్ కమిటీ శాంతికంటే రాజకీయాలను ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తుందని ఇది నిరూపించింది. అయినా కూడా ట్రంప్ శాంతి ఒప్పందాలు చేయడం, యుద్ధాలను ముగించడం, ప్రాణాలను రక్షించడం ఆపబోరు అని పేర్కొన్నారు.

# ప్రజలకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యం: రాజు ఆచార్య

### మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమం



వార్త మిర్రర్, మల్కాజిగిరి: ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యమని ప్రముఖ సైకాలజిస్ట్ రాజు ఆచార్య పేర్కొన్నారు. ప్రపంచ మానసిక వారోత్సవాల సందర్భంగా ఇండియన్ సైకాలజిస్ట్ సొసైటీ తెలంగాణ ఆధ్వర్యంలో నేరెడ్ మెట్ లోని నెస్ట్ రిహాబిలేషన్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్ రాజు ఆచార్య, గురు మాధవ్, జి,వాణి రాంజీ, నేరెడ్ మెట్ ఎస్ఐ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆల్కహాల్, గుట్కా, సిగరెట్, గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించడం వల్ల శరీరంలో కలిగే అనారోగ్యకరమైన మార్పులు మరియు మానసిక సమస్యల గురించి వివరించారు. సరైన కౌన్సిలింగ్ మరియు చికిత్సల ద్వారా ఈ మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా మాన్పించి, వాటి ద్వారా శరీరంలో కలిగే ప్రతికూల మార్పులను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు నిపుణులైన సైకాలజిస్టులు, కౌన్సిలర్ల సహాయం తీసుకోవాలని సూచించారు. ఇండియన్ సైకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నెస్ట్ రిహాబిలేషన్ సెంటర్ ఫౌండర్ ఎంఎస్ మూర్తి, డైరెక్టర్ ప్రసూన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం మరియు వ్యసన విముక్తి కోసం తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రం సిబ్బంది, చికిత్స పొందుతున్న వారు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐసిడిఎస్అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసం





మిర్యాలగూడ , అక్టోబర్ 11:- (వార్త మిర్రర్) ఐసిడిఎస్అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ రేఖల మమత ఆదేశాలతో శనివారం మిర్యాలగూడ పట్టణం గాంధీ నగర్ సెక్టార్ పరిధిలో షెడ్యూల్ లో భాగంగా సూపర్వైజర్ నజీమా బేగం మహమ్మద్ పోషణ మాసం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు పరిసరాల పరిశుభ్రతపైన అవగాహన నిర్వహించారు. ఒకసారి ఉపయోగించి, పడేసే ప్లాస్టిక్ సంచులు, వ్యర్థాలపైన పరిసర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా తల్లిపాలపై అవగాహన కల్పించడం కొరకు సమీప ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించాలన్నారు గర్భిణీల గృహ సందర్శన చేసి వారి ఇంట్లో పురుషులు గర్భిణీలకు ఎలాంటి సపోర్ట్ ఇవ్వాలో వివరించాలన్నారు. అదేవిధంగా చుట్టూ పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత తీసుకునే ఆహారం, త్రాగునీరు శుభ్రంగా ఉన్నప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. చుట్టూ ఉన్న పరిసరాలు, వంట పాత్రలు తీసుకునే ఆహారం త్రాగే నీరు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమాబేగం మహమ్మద్, అంగన్వాడి టీచర్లు ఎల్లమ్మ,భారతి, వాణి, సైదమ్మ, హెల్పర్స్ రమణ, ఎల్లమ్మ, రాధ, కవిత లు, ఎఎన్ఎం మాధవి, ఆశ కార్యకర్తలు లక్ష్మి, గీత, గర్భిణీలు, బాలింతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం పిఎండిడివై యోజన పథకం ప్రారంభం





మిర్యాలగూడ అక్టోబర్ 11:-( వార్త మిర్రర్) భారత ప్రభుత్వం నేడు ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన (పీఎండిడివై) పేరుతో కొత్త పథకాన్ని శనివారం ప్రారంభించింది. స్థానిక రైతువేదిక వద్ద అధికారులు, రైతులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఈ ప్రాధాన్యత గల పథకం దేశవ్యాప్తంగా 100 ఆస్పిరేషనల్ అగ్రికల్చరల్ డిస్ట్రిక్ట్‌లను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఉంచుకుంది. 2025%-%2031 ఆర్థిక సంవత్సరాల వరకు అమలు చేయబడే ఈ ఆరు సంవత్సరాల ప్రణాళిక ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ఉద్దేశ్యంగా ఉంద న్నారు.ప్రారంభ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి ప్రసంగం దేశవ్యాప్తంగా ఉన్న పీఎంకెఎస్కె కేంద్రాలలో ప్రత్యక్ష ప్రసారమైంది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల రైతులు, డీలర్లు ప్రత్యక్ష ప్రసారాన్ని ఉత్సాహంగా వీక్షించారు. పథకానికి తమ మద్దతును తెలియజేస్తూ బేనర్లు ప్రదర్శించారు. మిర్యాలగూడ, హాలియా, త్రిపురారం, ఖమ్మం150 మంది రైతులు, డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, ఏడీఏ ఇన్‌చార్జ్ సైదానాయక్, ఏఈఓ ఎండి.షఫీ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజర్ (మార్కెటింగ్)ఎస్.కరప్పయ్య నిర్వహించారు.ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం రైతులకు విశేష లాభాలను అందించి, దేశ వ్యవసాయ అభివృద్ధికి ముఖ్యమైన మద్దతు ఇవ్వనున్నదన్నారు.

## గుట్ట ఏసిపి కి వినతిపత్రం అందజేసినులంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు కు వినతి పత్రం అందించిన లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి కోయ గుండు ల మధ్య జరుగుతున్న వివాదంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ యావత్ లంబాడ జాతిని కించపరిచి లంబాడీల యొక్క ఆత్మ గౌరవం మీద, మరియు లంబాడీల అస్తిత్వం మీద అనుచిత వాక్యాలతో దుర్భాసలాడిన అరుణ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తెలిపారు,అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ కోరారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జిల్లా నాయకులు రమేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు అరుణ్ నాయక్,బొమ్మలరామారం మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, తుర్కపల్లి మండల అధ్యక్షులు రమేష్ నాయక్,గిరిజన విద్యార్థి బొమ్మల రామారం మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్స్ పార్టీలు తమ రాజకీయ లబ్ధి కోసం కాకుండా సిద్ధ శుద్ధితో పని చేయాలి: టీజేఎస్



మిర్యాలగూడ ,అక్టోబర్ 11:-( వార్త మిర్రర్) బీసీ రిజర్వేషన్ల బిల్లుకు శాసన సభలోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చా యంటేనే ఆ బిల్లులకు రాష్ట్రములోని ప్రజలందరి మద్దతు ఉన్నట్లని ప్రజల అభిప్రాయాన్ని ఆమోదించే బాధ్యత గవర్నర్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ జన సమితి నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ అన్నారు .ఈరోజు జిల్లా కార్యాలయంలో జరిగిన సబ్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడానికి కేంద్ర ప్రభుత్వం బిజెపి బాధ్యత వహించాలని అన్నారు. స్థానిక సంస్థలకు సంబంధించిన జీవో 9కి మద్దతుగా తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం హైకోర్టులో ఇంప్లిడ్ పిటిషన్ వేసినారు, బీసీలకు రిజర్వేషన్లు కావాలనే సిద్ధ శుద్ధి ఉంటే టిఆర్ఎస్ ,బిజెపి హైకోర్టు కేసులో ఎందుకు ఇంప్లిడు కాలేదని అన్నారు బీసీల రిజర్వేషన్ల విషయంలో రాజకీయ పార్టీలు తమ రాజకీయ లబ్ధి కోసం కాకుండా చిత్తశు ద్ధితో పనిచేయాలని అన్నారు .కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు రావలసిన 3000 కోట్ల రూపాయలు నిధులను కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి గ్రామాభివృద్ధికి పాటుపడాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై సనాతన ధర్మాన్ని రక్షించాలంటూ మతోన్మాది బూటు విసరడం తీవ్రంగా ఖండిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినప్పటికీ వ్యాపారస్తులు ధరలు తగ్గించ కపోవడం వలన వ్యాపారులకే లబ్ధి చేకూర్చుంది ఏమైనా కార్లు బైకులకు మాత్రమే తగ్గించినారు. కేంద్ర ప్రభుత్వము పర్యవేక్షణ చేసి నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించుటకు జిల్లా స్థాయిలో సదస్సు ఏర్పాటు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఈ సమావేశము తీర్మానించనైనది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు తోట నర సింహాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ క్రాంతి కుమార్, కిరణ్ , జగన్నాథం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి, అవకతవకలకు పాల్పడుతున్న డీఈవో పై విచారణ జరిపించి చర్య తీసుకోవాలి

### మట్టి మనిషి వేనేపల్లి పాండురంగరావు



మిర్యాలగూడ , అక్టోబర్ 11:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ)ని బదిలీ చేసి అతని కాలంలో జరిగిన అవకతవకలు అక్రమాలు అన్యాయాలు వెలికితీసి బాద్యులను శిక్షించాలి, ఒక అధికారిని నియమించి విచారణ చేయాలని తెలంగాణ మట్టిమనిషి వే నేపల్లి పాండురంగారావు కోరారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడ్డాక అత్యంత కీలక విద్యా వ్యవస్థ మరింత భ్రష్టు పట్టిందన్నారు. సీమాంధ్ర పాలన పోయినా కూడా నారాయణ ,చైతన్యల ప్రభావం పోలేదు, సరికదా అనేక తెలంగాణ పాఠశాలలు కళాశాలలు మూలనపడ్డాయి, మూత పడ్డాయన్నారు.సమాజ పురోభవృద్ధికి పిల్లలు పాఠశాలలు చాలా కీలకం. ముఖ్యమంత్రి ఈ శాఖను తన దగ్గర పెట్టుకుని ఏమి పట్టించుకోవడం లేదన్నారు.నల్లగొండ జిల్లా విద్యాధికారి దీన్ని అవకాశాంగా తీసుకుని ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వ పెద్దలను, అధికారులను, ప్రసన్నం చేసుకుని, దాదాపు 7 సంవత్సరాలుగా ఒక్కడే ఇక్కడే తిష్ట వేసుకు కూర్చున్నాడన్నారు.అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడన్నారు. ఇంత చేస్తే ఇతను రెగ్యులర్ డిఇఓ కూడా కాదు. ఇతనికంటే అర్హతలున్నవాళ్లు చాలా మంది ఉన్నారు. అయినా ఇతను ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలను మచ్చిక చేసుకుని ఇచ్చే వాళ్లకు ఇస్తూ భయపెట్టే వాళ్ళను భయ పెడుతూ నల్లగొండజిల్లా విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాడన్నారు. ఎంతో చైతన్యమున్న అనేక పోరాటాలు చేసిన విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు మౌనం వహించడం అత్యంత విచారకరమన్నారు. ఇప్పటికైనా, మంత్రులు అధికారులు ప్రజాప్రతినిధులు, విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు అధికారిని బదిలీ చేసి అన్ని రకాల అవకతవకలను వెలికి తీసి ఇతనికి సహకరించిన వారిని శిక్షించాలన్నారు.తక్షణమేజినల్లగొండ జిల్లా విద్యాధిదికారి గా పూర్తి స్థాయిలో నియమించాలి, అన్నీ జిల్లాల్లోను డిఇఓలను నియమించాలన్నారు. ఎక్కువ కాలం ఉండటమే కాకుండా అనేక అవకత వకలు అన్యాయాలు, అవినీతికి పాల్పడిన డిఇఓపైఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, కోదండరాం, ఆకునూరు మురళి వెంటనే స్పందించాలన్నారు. ఆర్జేడి నల్లగొండ డిఇఓపై చర్యలు తీసుకోవాలన్నారు.



## విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఫణిహర్ దశదిన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురంలో ప్రభుత్వ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఫణీహర్ దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఫణిహర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజ నిర్దేశకులుగా మార్చిన ఘనత ఫణిహర్ సార్ గారిది అని అన్నారు ఈ కార్యక్రమంలో యూసఫ్, పలువురు బంధుమిత్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




## మహిళల స్వయం ఉపాధికి చేనేత ప్రదర్శన వేదికగా మారాలి...

### సబితా ఇంద్రారెడ్డి

### చేనేత హస్తకళా ప్రదర్శన - అమ్మకాలు ప్రారంభం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ మైత్రిపురం మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత హస్తకళా ప్రదర్శన%-%అమ్మకాలను మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంట్లో నుండే వ్యాపారం చేసుకునే మహిళలకు, స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి ఈ వేదిక గొప్ప అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మైత్రిపురం మహిళా మండలి సభ్యులు భారీగా హాజరైన మహిళ సోదరీమణులు.



## ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి

### అల్లీపూర్ లో బీసీ సంఘాల ర్యాలీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 11 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో జెండా వద్ద నుంచి బిసి కుల సంఘాలు అందరూ కలిసి బీసీ నినాదాలతో ముందుకు వెళుతూ కచేరి వద్దకు చేరుకొని బీసీ ర్యాలీ నిర్వహించడం జరిగింది .బీసీ కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ బిసి ఐక్యత వర్ధిల్లాలి, బీసీలందరూ ఐక్యమత్యంగా ఉండాలని, ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బి.యన్ రెడ్డి నగర్ చౌరస్తా నుండి జడ్పీ రోడ్ మీదుగా ఆర్టీసీ బస్సులు నడపాలి

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేసిన హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక**

ఎల్బీనగర్, 11 అక్టోబర్ బి.యన్.రెడ్డి నగర్ చౌరస్తా నుండి హస్తినాపురం జెడ్పి రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్సులను నడిపే విధంగా కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. శనివారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి 277 నెంబర్ బస్సును జెడ్పి రోడ్డు రూట్లో నడపాలని కోరిన వెంటనే సంబంధిత అధికారులను బస్సును నడిపే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సాను కూలంగా స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు కి తెలిపారు. జెడ్పి రోడ్డు నుండి బస్సు సౌకర్యం లేక అనేక కాలనీల వాసులు, విద్యార్థులు, ఉద్యోగులు వివిధ పనులపై వెళ్లే వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అందుకు మంత్రిని కలిసి విన్నవించినట్లు కార్పొరేటర్ చెప్పాను. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి ఎంత పెద్ద సమస్యనైనా పరిష్కారం చేయడానికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని సుజాత నాయక్ హస్తినాపురం డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు.

## బీజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కుండే గణేష్ కి శుభాకాంక్షలు తెలిపిన దివాకర్ గౌడ్

కల్వకుర్తి అక్టోబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి:– భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర యువమోర్చ అధ్యక్షుడిగా నియమితులైన కుండె గణేష్ గారిని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వారికి ఏర్పాటు చేసిన ఛాంబర్ లో సమావేశం అనంతరం వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువనాయకులతో కలిసి పెద్ద ఎత్తున విద్యార్థి మరియు నిరుద్యోగ యువత తరుపున అండగా ఉండి పోరాడుతున్నారు.







## స్త్రీలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి

మిర్యాలగూడ అక్టోబర్ 11:–( వార్త మిర్రర్) : మహిళలు అన్ని రంగాల్లో సాధికారికత సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యావికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో బాలిక దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందని మొట్టమొదట దేశంలో బాలికల పాఠశాల స్థాపించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. విద్యార్థినిలు నేటి సమాజ పరిస్థితులను అర్థం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని చిన్నచిన్న విషయాలకే కృంగిపోకూడదన్నారు. జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ మ్యాజిక్ ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. యువశక్తి సంస్థ చైర్మన్ దారం మల్లేష్ యాదవ్ సామాజిక గీతాలను ఆలపించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల ఉమాదేవి ఉపాధ్యాయని బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సాంకేతిక పరిజ్ఞానం ఉజ్వల భవిష్యత్ కు మార్గం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 11

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విజ్డం హై స్కూల్ లో శనివారం రోజు రోబో చాంప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లానిటోరియం షో ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు అంతరిక్షంలో గల వాతావరణం, గ్రహాలు, నక్షత్రాలు, చంద్రుడి మీద ఉండే వాతావరణం, ఉపగ్రహాల ప్రయోగం, సముద్రం లోపల నివసించే జీవులు, సముద్ర గర్భంలో ఖనిజాలు, శిలాజాలు, నీటి యొక్క అలజడుల గురించి ఈ షో ద్వారా పూర్తి అవగాహన కల్పించారు. విద్యార్థులు అందరూ నిజమైన అనుభూతిని పొందామని, తరగతి లో పాఠాలు వినడం తో పోలిస్తే ఎంతో పరిజ్ఞానం పొందగలిగామని సంతోషం వ్యక్తం చేసారు.పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం తో ప్రపంచం రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతుందని,దానితో పోటీ పడాలంటే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం తప్పనిసరి అని, తద్వారా విద్యార్థుల ఆలోచన విధానం, పరిధి పెరుగుతుందని,భవిష్యత్ రోజుల్లో నూతన ఆవిష్కరణలకు పాఠశాలలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు పునాది అని అన్నారు. సాంకేతికతను చెడు కోసం కాకుండా, మంచి పనులకు ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సీఐటీయూ రాష్ట్ర ఐదవ మహాసభలను అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి

**సీఐటీయూ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 11తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలం తుంగూరు గ్రామ పంచాయతీ ఆవరణలో మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కార్మికుల సమక్షంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ ఆవిష్కరణకు యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కార్యదర్శి పులి మల్లేశం హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల అక్టోబర్ 14 న గొల్లపల్లి మండల కేంద్రంలో జరిగే గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా ( 05 ) ఐదవ మహాసభలను మరియు అక్టోబర్ 24, 25, న మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో జరిగే తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ( 05 ) ఐదవ మహాసభలను కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాడుగా ఉన్న జీ వో నెంబర్ 51 నీ సవరించుటకు మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయుటకై ఎలక్షన్ సమయములో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే ప్రతి నెల ఒకటో తేదీన గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని హామీలు ఇచ్చి, పదకొండు నెలలు గడిసినా నేటికి అమలు కాలేదు కావున తక్షణమే గ్రీన్ ఛానల్ ద్వారా ఇచ్చే వేతనాలు యొక్క జీవో జారీ చేసి సెప్టెంబర్ నెల వేతనం గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి ఆన్ లైన్ లో నమోదు కానీ వారిని 2025 జనాభా లెక్కల ప్రాతిపాదికన వారి యొక్క పేర్లు ఆన్ లైన్లో నమోదు చేసి వారికి కూడా వేతనాలు ఇవ్వాలని, పర్మినెంట్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాం. రాష్ట్ర మాహ సభల అనంతరం భవిష్యత్తులో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు బేతి లచ్చన్న , జిల్లా కార్యదర్శి పులి మల్లేశం , కనుక వికాస్ , పూడూరు నర్సయ్య , బొమ్మీన గంగన్న తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసిల పలు సమస్యల పరిష్కారానికి మద్దతు ఇవ్వండి

**కామ్రేడ్ చాడ వెంకటరెడ్డికి కురిసేంగ వేణు వినతి**



వార్త మిర్రర్ రాయికల్ రాయికల్ ప్రతినిధి 11

ఆదివాసి తోటి జాతి పలు సమస్యల పరిష్కారానికి మద్దతు ఇవ్వాలని కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి ని కలిసి కోరిన తోటి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురిసెంగ వేణు ఆదివాసి ఉద్యమాలలో వామపక్షాల పద్ధతి తప్పనిసరి అని, రాజ్యాంగ పర హక్కులను కాల రాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టే తరుణంలో, ఆదివాసి తోటి జాతి పలు హక్కులను అమలుపరిచే వైనపు పోరాటంలో వామపక్షాల గట్టిగలం కూడా విన్నపించే వినిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ కౌన్సిల్ మెంబర్ చాడ వెంకట్ రెడ్డి గారిని కలిసి విన్నపించడం జరిగింది మరియు గ్రామస్థాయి నుండి ఆదివాసి బిడ్డలకు ముఖ్యంగా తోటి జాతి పివిటిజీలకు కావలసిన మౌలిక సదుపాయాల సంఘర్షణ పోరాటంలో ప్రజా సంఘాలతో పార్టీల ఆవశ్యకత ఎంతో ఎలా ఉందని అందుకే అన్ని పార్టీల నాయకుల్ని కలుస్తూ తమ జాతి పడుతున్న వేదనను వివరిస్తూ మద్దతు కోరుతున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు స్పందించిన చోట వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ ముందుగా తోటి జాతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపికైన కురుసంగ వేణు అభినందిస్తూ ఆదివాసి ఉద్యమాలలో కీలక చురుకైన పాత్ర ఎంతగానో వేణు గారిది ఉందని దాదాపు 20 నుండి25 సంవత్సరాల ఉద్యమ భావాజాలనే ప్రస్తావిస్తూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ తమ జాతికి అందిస్తానని మరియు ఆదివాసీలు పడుతున్న అష్ట కష్టాలు తన అనుభవించి ఉన్నానని గమనించి ఉన్నానని ఆదివాసి జాతిగా బిడ్డగా పుట్టకపోయినా వారి కష్టాలు కన్నీళ్లు తను ఎరిగి ఉన్నవాడని నా పరంగా మరియు పార్టీ పరంగా వ్యక్తిగతంగా వ్యవస్థ పరంగా తాను ఆదివాసి తోటి జాతికి మరియు ఆదివాసి పి వి టీజీలకు ఆదివాసీల న్యాయపరమైన ఉద్యమాలకు తప్పకుండా మద్దతు అందిస్తానని ఈసారి సందర్భంగా వారన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి తోటి జాతి రాయికల్ మండల నాయకులు కురిసింగ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 11 జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 10.10.2025, ఆశ్వీయుజ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం సంకటహర చతుర్థి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము లో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, ప్రసన్న, రజిత, గంగమ్మ, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటి పై దాడి అరెస్ట్ చేసిన పోలీసులు

మిర్యాలగూడ, అక్టోబర్ 11:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసులకు నమ్మదగిన సమాచారం రాగా మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న రమావత్ విజయ, తన కుమారుడు రమావత్ వినోద్ రాథోడ్ లు కలిసి వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు సమాచారం రాగా, దాంతో పోలీసులు శనివారం ఆ ఇంటిపై దాడి చేయగా ఆ తల్లి కొడుకులతో పాటు ఒక సెక్స్ వర్కర్, బాధిత మహిళ, ఒక విటుడు దొరికారు. నిందితుల నుండి రెండు సెల్ ఫోన్లు, ఒక యాక్టివా స్కూటీ, ఒక గ్లామర్ బైక్, 1,500 రూపాయల నగదు, నాలుగు నిరోధ్ ప్యాకెట్లు స్వాధీన పరుచుకున్నారు. దీనిపై మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. పట్టణంలో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## శ్రీ బొడ్రాయి (నాభిశిల) పున: ప్రతిష్టాపన మహోత్సవానికి విచ్చేస్తున్న బిజెపి నాయకులకు స్వాగతం సుస్వాగతం

**వారాహి రియల్ ఎస్టేట్ అధినేత బిజెపి నాయకులు నాటి మల్లేష్ గౌడ్**



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో ఆదివారం జరిగే శ్రీ శ్రీ బొడ్రాయి (నాభి శిల) పున: ప్రతిష్టాపన, యంత్ర– విగ్రహ ప్రాణ ప్రతిష్ట, మరియు బోనాల మహోత్సవానికి విచ్చేస్తున్న రాష్ట్ర బిజెపి నాయకులకు, నగర బిజెపి నాయకులకు ఘన స్వాగతం పలకాలని తెలిపారు వారాహి రియల్ ఎస్టేట్ అధినేత, భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షులు నాటి మల్లేష్ గౌడ్

# ఇంట్లో కూర్చోని.. ఫోన్‌లో భూములు కొనొచ్చు, అమ్మొచ్చు! ఫింటర్నెట్‌తో డిజిటల్ రియల్ ఎస్టేట్..

నందన్ నీలేకని ఆధ్వర్యంలో ఫిన్ఇంటర్నెట్, కొత్త డిజిటల్ ఆర్థిక నెట్‌వర్క్ ప్రారంభమైంది. ఇది భూమి, బంగారం వంటి ఆస్తులను డిజిటల్ టోకెన్‌లుగా మారుస్తుంది, వాటిని షేర్ల వలె కొనుగోలు, అమ్మకాలు సాధ్యపరుస్తుంది. బ్లాక్‌చెయిన్ ఆధారిత ఈ వ్యవస్థ, సాంప్రదాయ బ్యాంకింగ్, క్రిప్టో సాంకేతికతను అనుసంధానిస్తుంది, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చగలదు. ఆధార్, UPI వంటి గొప్ప డిజిటల్ మౌలిక సదుపాయాల సాంకేతికతలను ప్రపంచానికి అందించిన నందన్ నీలేకని ఇప్పుడు ఫింటెనెట్ అనే కొత్త డిజిటల్ ఆర్థిక నెట్‌వర్క్‌ను ఆవిష్కరించారు. ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ స్వభావాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇళు ౣ, బంగారం, డబ్బు మొదలైన ఆస్తుల డిజిటల్ బదిలీని అనుమతించే వినూత్న సాంకేతికత ఇది. నందన్ నీలేకని కొన్ని సంవత్సరాల క్రితం అలాంటి విప్లవం గురించి మాట్లాడారు. తన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గురించి ఆయన సూచనప్రాయంగా చెప్పారు, ఆస్తులను షేర్ల మాదిరిగా కొనవచ్చు, అమ్మవచ్చు. బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ సహకారంతో ఫింటర్నెట్ అనే నెట్‌వర్క్ అభివృద్ధి చేయబడింది. దీని భావనను మొదట 2023లో ప్రతిపాదించారు. దీనిని అగస్టిన్ కార్స్టెన్స్, సిద్ధార్థ్ శెట్టి, డాక్టర్ ప్రమోద్ వర్మ అభివృద్ధి చేశారు. కన్నడిగులు సిద్ధార్థ్ శెట్టి ప్రస్తుతం ఫింటర్నెట్ %జజుూ%గా ఉన్నారు. ఫిన్ఇంటర్నెట్ అనేది ఒక ప్రపంచ ఆర్థిక సాంకేతిక నెట్‌వర్క్. ఫిన్ఇంటర్నెట్ అనేది క్రిప్టోకరెన్సీ కోసం ఉపయోగించే బ్లాక్‌చెయిన్, ఓపెన్ ఆర్కిటెక్చర్‌పై నిర్మించబడింది. ఇది భూమి, బంగారం, బాండ్లు మొదలైన భౌతిక, ఆర్థిక ఆస్తులను డిజిటల్ టోకెన్‌లుగా మారుస్తుంది. ఈ టోకెన్‌లను డబ్బు వ్యాపారం చేసే విధంగానే కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు. సాంప్రదాయ బ్యాంకింగ్, క్రిప్టో టెక్నాలజీని కలిపే ఫిన్‌టర్నెట్, ప్రభుత్వాలు, చట్టపరమైన నిబంధనల ఆధారంగా నిర్మించబడింది. ప్రతి డిజిటల్ టోకెన్ ఆ ఆస్తి, యాజమాన్యం, నియమాలు మొదలైనవాటిని నమోదు చేస్తుంది. అందువల్ల, ఆస్తి యాజమాన్యంలో ఎటువంటి గందరగోళం ఉండదు. మీరు స్టాక్స్ లాంటి ఆస్తులను కొనవచ్చు, అమ్మవచ్చు.. మీరు ఫిన్ఇంటర్నెట్ ద్వారా ఏదైనా ఆస్తిని సులభంగా కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం మీకు బెంగళూరులో ఆస్తి ఉంటే, దానిని అమ్మడానికి మీరు చాలా కష్టపడాల్సి ఉంటుంది. కానీ ఫిన్ఇంటర్నెట్ ఈ పనిని సులభతరం చేస్తుంది. ఇది మీ ఆస్తిని అనేక డిజిటల్ టోకెన్‌లుగా మారుస్తుంది. మీరు ఈ టోకెన్‌లను షేర్ల మాదిరిగా మీకు కావలసినన్ని సార్లు అమ్మవచ్చు.ఇంట్లో కూర్చోని.. ఫోన్‌లో భూములు కొనొచ్చు, అమ్మొచ్చు! ఫింటర్నెట్‌తో డిజిటల్ రియల్ ఎస్టేట్..నందన్ నీలేకని ఆధ్వర్యంలో ఫిన్ఇంటర్నెట్, కొత్త డిజిటల్ ఆర్థిక నెట్‌వర్క్ ప్రారంభమైంది. ఇది భూమి, బంగారం వంటి ఆస్తులను డిజిటల్ టోకెన్‌లుగా మారుస్తుంది, వాటిని షేర్ల వలె కొనుగోలు, అమ్మకాలు సాధ్యపరుస్తుంది. బ్లాక్‌చెయిన్ ఆధారిత ఈ వ్యవస్థ, సాంప్రదాయ బ్యాంకింగ్, క్రిప్టో సాంకేతికతను అనుసంధానిస్తుంది, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చగలదు. ఆధార్, %ఖూ×% వంటి గొప్ప డిజిటల్ మౌలిక సదుపాయాల సాంకేతికతలను ప్రపంచానికి అందించిన నందన్ నీలేకని ఇప్పుడు ఫింటెనెట్ అనే కొత్త డిజిటల్ ఆర్థిక నెట్‌వర్క్‌ను ఆవిష్కరించారు. ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ స్వభావాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇళు ౣ, బంగారం, డబ్బు మొదలైన ఆస్తుల డిజిటల్ బదిలీని అనుమతించే వినూత్న సాంకేతికత ఇది. నందన్ నీలేకని కొన్ని సంవత్సరాల క్రితం అలాంటి విప్లవం గురించి మాట్లాడారు. తన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గురించి ఆయన సూచనప్రాయంగా చెప్పారు, ఆస్తులను షేర్ల మాదిరిగా కొనవచ్చు, అమ్మవచ్చు. బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ సహకారంతో ఫింటర్నెట్ అనే నెట్‌వర్క్ అభివృద్ధి చేయబడింది. దీని భావనను మొదట 2023లో ప్రతిపాదించారు. దీనిని అగస్టిన్ కార్స్టెన్స్, సిద్ధార్థ్ శెట్టి, డాక్టర్ ప్రమోద్ వర్మ అభివృద్ధి చేశారు. కన్నడిగులు సిద్ధార్థ్ శెట్టి ప్రస్తుతం ఫింటర్నెట్ %జజుూ%గా ఉన్నారు. ఫిన్ఇంటర్నెట్ అనేది ఒక ప్రపంచ ఆర్థిక సాంకేతిక నెట్‌వర్క్. ఫిన్ఇంటర్నెట్ అనేది క్రిప్టోకరెన్సీ కోసం ఉపయోగించే బ్లాక్‌చెయిన్, ఓపెన్ ఆర్కిటెక్చర్‌పై నిర్మించబడింది. ఇది భూమి, బంగారం, బాండ్లు మొదలైన భౌతిక, ఆర్థిక ఆస్తులను డిజిటల్ టోకెన్‌లుగా మారుస్తుంది. ఈ టోకెన్‌లను డబ్బు వ్యాపారం చేసే విధంగానే కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు. సాంప్రదాయ బ్యాంకింగ్, క్రిప్టో టెక్నాలజీని కలిపే ఫిన్‌టర్నెట్, ప్రభుత్వాలు,

# కోటాపై ముందుకే!



రిజర్వేషన్ల ఖరారుపై పంచాయతీరాజ్ శాఖ జారీ చేసిన జీవోలు 41, 42ల అమలుపై హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఈ నెల 9 నుంచి అయిదు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) జారీ చేసిన నోటిఫికేషన్ కూడా రద్దయిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలోనే హైకోర్టు విధించిన స్టే ఎత్తివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాకే సుప్రీంను ఆశ్రయించాలనే నిర్ణయానికి వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం.

**16న కేబినెట్‌లో చర్చ..**

ఈ నెల 16వ తేదీన కేబినెట్ భేటీ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలు, ఏపీ చేపడుతున్న 'బనకచర్ల', ఆలమట్టి ఎత్తు పెంపు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లిన తర్వాత ఎలాంటి తీర్పు వెలువడితే ఏ విధంగా ముందుకు వెళ్లాలనే దానిపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ జీవోలు, స్థానిక ఎన్నికల నిర్వహణతో ముడిపడిన వివిధ శాఖల మంత్రులు కూడా ఆయా అంశాలపై తమ అభిప్రాయాలను ఇప్పటికే వెల్లడించారు. మొత్తం 50 శాతం రిజర్వేషన్లతో ఈ ఎన్నికలు నిర్వహించుకోవచ్చునని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రత్యేక జీవో ద్వారా బీసీలకు అదనంగా కేటాయించిన 17 శాతం రిజర్వేషన్లను అన్ రిజర్వ్‌డ్ (జనరల్)గా పరిగణించి, పెంచిన రిజర్వేషన్లు సర్దుబాటు చేయాలని సూచించింది. ఈ నేపథ్యంలో..బీసీ రిజర్వేషన్ల పెంపుదలకు సంబంధించి చేసిన కసరత్తు, ఆ దిశలో కొన్ని నెలలుగా సాగించిన కృషిని తుదకంటా కొనసాగించాలనే నిశ్చితాభిప్రాయానికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చినట్టు సమాచారం. తద్వారా స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అంటున్నారు.

**సుప్రీంలో సమర్థ వాదనలు వినిపించాలి**

బీసీ రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రిజర్వేషన్ల కోసం బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే, ఏకసభ్య కమిషన్ ఏర్పాటు, ఎంపిరికల్ డేటా విశ్లేషణ అనంతర నివేదికల ఆధారంగా శాసనసభలో బిల్లులు ఆమోదం, వాటిని గవర్నర్ ఆమోదం కోసం పంపించిన తీరును సుప్రీంకోర్టుకు సవివరంగా తెలియజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను, న్యాయ నిపుణులను కోరినట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలన్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు, స్థానిక సంస్థల్లో 50 శాతం పరిమితికి మించి రిజర్వేషన్ల అమలుకు మొదట ఆర్డినెన్స్ ఆ తర్వాత బిల్లుల ఆమోదం వంటి కీలక అంశాలలో జరుగుతున్న జాప్యాన్ని కూడా సుప్రీంకోర్టు దృష్టికి తీసుకురావాలని, రిజర్వేషన్లకు సంబంధించిన ట్రిపుల్ టెస్ట్‌ను పకడ్బందీగా నిర్వహించిన విషయం వివరించాలని నిర్ణయించారు. అసెంబ్లీలో బిల్లులకు అన్ని రాజకీయ పార్టీలు కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయన్న విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించాలని భావిస్తున్నారు. రాష్ట్రపతి, గవర్నర్‌ల వద్ద 90 రోజుల పరిమితికి మించి బిల్లులు పెండింగ్‌లో ఉంటే అవి ఆమోదం పొందినట్టుగానే భావించాల్సి ఉంటుందని గతంలో సుప్రీంకోర్టు.. తమిళనాడు ప్రభుత్వం విషయంలో ఇచ్చిన ఉత్తర్వులను గురించి ప్రస్తావించనున్నట్టు తెలుస్తోంది. లక్షల మందికి పైగా ఉద్యోగులతో చేసిన సర్వే వివరాలను సుప్రీంకోర్టు ముందుంచాలని నిర్ణయించినట్లు సమాచారం.

# వరంగల్, నల్గొండలో ఇంక్యూబేషన్ కేంద్రాలు

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణను "ఇన్నోవేషన్ హబ్" గా మార్చాలన్నదే తమ సంకల్పమని, వరంగల్, నల్గొండలోనూ టీ–హబ్ తరహాలో ఇంక్యూబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లుగా వివరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్‌కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను గ్లోబల్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ హబ్ గా మాత్రమే కాకుండా 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గానూ మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. రీసెర్చ్ ను మార్కెట్‌కు, పాలసీని రోగికి అనుసంధానించే సమగ్రమైన 360 డిగ్రీల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 18 నెలల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.54వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. డాక్టర్ల కంటే వేగంగా రోగాలను నిర్ధారించినా, అనుభూతి చెందే మనసును మాత్రం ఏ యంత్రం భర్తీ చేయలేదన్నారు. దేశంలో తమ అనుభవాన్ని 'నాలెడ్జ్ ఇన్వెస్ట్ మెంట్'గా పెట్టేందుకు ముందుకు రావాలని ప్రవాసీ భారతీయ నిపుణులకు విజ్ఞప్తి చేశారు. పేటెంట్లను కాకుండా మీ ఆవిష్కరణ వల్ల ఎంత మందికి మేలు జరిగిందన్నదే చరిత్ర గుర్తుంచుకుంటుందని యువ ఇన్నోవేటర్స్‌కు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, డా.బి.ప్రభా శంకర్, రాంప్రసాద్ రెడ్డి, ప్రద్యుమ్న, డా.తామర విజయ్ కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ఆర్.జాస్తి, రాజేశ్వర్ తోట, ప్రొఫెసర్ జె. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీగా బీసీలు!

### నేడు హైదరాబాద్‌లో కీలక సమావేశం

### పాల్గొననున్న బీసీ ప్రజా ప్రతినిధులు, సంఘాలు, మేధావులు

హైదరాబాద్: రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అంశంలో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ కుల సంఘాలు, మేధావుల నుంచి జేఏసీ ఏర్పాటు డిమాండ్ వినిపిస్తోంది. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓపై హైకోర్టు స్టే ఇవ్వడం, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు బ్రేక్ పడడం లాంటి పరిణామాలను బీసీలు జీర్ణించుకోలేక పోతున్నారు. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటూ కొన్ని సంవత్సరాలుగా వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో చేతికి అందివచ్చిన అవకాశాన్ని. .తాజా పరిణామాలు లాగేసుకున్నట్టు చేశాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని బీసీ వర్గాలు నిర్ణయించాయి.

**భవిష్యత్ కార్యాచరణపై చర్చ**

శనివారం రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన బీసీ కుల సంఘాల సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఆదివారం కాచిగూడ లో రాష్ట్రంలోని అన్ని బీసీ కుల సంఘాల ప్రతినిధుల సమావేశాన్ని అత్యవసరంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, బీసీ కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు పాల్గొనను న్నట్లు సమాచారం. ఈ సమావేశం అనంతరం తెలంగాణ వెనుకబడిన తరగతుల ఐక్య కార్యాచ రణ సమితిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో ఈ నెల 14న రాష్ట్ర బంద్‌కు కృష్ణయ్య పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 30 బీసీ అనుబంధ సంఘాలు ఈ బంద్‌లో పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు.

# అక్టోబర్ చివరినాటికి 'ప్రాణహిత' కొత్త డీపీఆర్



ఆదేశించారు. నీటిపారుదల శాఖపై సచివాలయంలో మంత్రి శనివారం సమీక్షించా రు. ఇటీవల తుమ్మిడిహెట్టి, సుందిళ్లను సందర్శించిన అధికారులు సమర్పించిన క్షేత్ర పరిశీలనల నివేదికలను పరిశీలించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా గతంలో నిర్మించిన ప్రధాన కాలువ, ఇతర నిర్మాణాలు చాలావరకు చెక్కుచెదరకుండా ఉన్నాయని, స్వల్ప మరమ్మతుల తర్వాత ఉపయోగించుకోవచ్చని అధికారులు వివరించారు. 71 కి.మీ.లు విస్త రించి ఉన్న ప్రధాన కాలువ నెట్‌వర్క్ ఉపయోగించదగిన స్థితిలో ఉందని, రెండు ప్రధాన అక్విడక్ట్‌లు 70 శాతం పూర్తయ్యాయని అధికారులు నివేదించారు. తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మించి అక్కడి నుంచి సుందిళ్ల బరాజ్ వరకు నీటిని గ్రావిటీతో తరలించొచ్చని ఇంజనీర్లు చేసిన సూచనను ఆయన స్వాగతించారు. దీనితో కొత్త పంప్‌హౌస్ నిర్మించి బహుళ దశల్లో లిఫ్టింగ్ చేయాల్సిన అవసరం ఉండదని అధికారులు వివరించారు. సుందిళ్ల బరాజ్ నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని లిఫ్ట్ చేసుకోవచ్చని అధికారులు మంత్రికి తెలియజేశారు. తుమ్మిడిహెట్టి నుంచి 71 కి.మీ. ప్రధాన కాల్వలో 45 కి.మీ. కాల్వ తవ్వకం పూర్తయిందని, ఇతర పనులూ పాక్షికంగా పూర్తయ్యాయని క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించినట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించి రెండు ప్రత్యామ్నాయాలపై సమగ్ర ప్రతిపాదనలు సమర్పిస్తే నెలాఖరులోగా తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. వచ్చే వారం మళ్లీ సమీక్షిస్తానని, అక్టోబర్ చివరి నాటికి సవరించిన డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు.

**ప్రాజెక్టుల స్థలాల్లో సౌర ప్లాంట్లు**

సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన సాగునీటి ప్రాజెక్టుల భూములను గుర్తించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ఉత్పత్తి చేసే విద్యుత్‌ను సాగునీటి పథకాలు, పంపింగ్ స్టేషన్ల నిర్వహణకు ఉపయోగిస్తే పెద్ద మొత్తంలో విద్యుత్ చార్జీలను ఆదా చేయొచ్చని చెప్పారు.

**ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నరు**

బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పదే పదే బద్నాం చేస్తున్నాడని, తమ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు, ఆల్మట్టి ఎత్తు పెంపునకు పూర్తిగా వ్యతిరేకమని మంత్రి ఉత్త మ్ స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు. గోదావరి, కృష్ణాజలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని పునరుద్ఘాటించారు.

**ధాన్యం దిగుబడిలో తెలంగాణ అరుదైన రికార్డు**

ధాన్యం దిగుబడిలో తెలంగాణ అరుదైన రికార్డు నమోదు చేసుకోనుందని మంత్రి ఎన్.ఉత్తమ్ చెప్పారు. దేశ చరిత్రలోనే అత్యధికంగా కోటీ 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందన్నారు. ధాన్యం కొనుగోళ్లపై శనివారం సాయంత్రం భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 8,342 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, అందులో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, నల్లగొండ జిల్లా కేంద్రాలలో ఇప్పటికే 1,205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ఈనెల 16న హైదరాబాద్‌లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు నీటిని ఎత్తిపోయకుండా, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు వాడకున్నా, తెలంగాణ వరిసాగులో రికార్డు సృష్టించిందన్నారు. నర్సంపేట ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డికి మాతృవియోగం జరగ్గా.. ఆయనను పరామర్శించేందుకు మంత్రి ఉత్తమ్ శనివారం హనుమకొండకు వచ్చారు. అనంతరం మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులతో కలిసి మీడియాతో మాట్లాడారు.

# గ్లోబల్ మొబిలిటీ హబ్‌గా హైదరాబాద్

శనివారం జరిగిన 10వ 'ఎఫ్ఎంఏఈ నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ పోటీలు –2025'కు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దేశంలోని యువ ఇంజనీర్లు, ఆవిష్కర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

**యువత రేసు కారులా దూసుకెళ్లాలి..**

'మోటార్‌స్పోర్ట్స్ అంటే కేవలం వేగం కాదు, అది తమ సామర్థ్యాలను పరీక్షించుకోవడం, హద్దులను ఛేదించడం, ఎంత దూరం వెళ్లగలమో తెలుసు కోవడం. జీవితంలో యువత కూడా రేసు కారు మాదిరి దూసుకుపోవాలి. అవకాశాల కోసం ఎదురు చూడకుండా వాటిని మీరే సృష్టించుకోవాలి. పెద్ద కలలు కనడం ప్రారంభించిన తర్వాత మీ సొంత సామర్థ్యాన్ని చూసి మీరే ఆశ్చర్యపోతారు'అని కేటీఆర్ ఉద్బోధించారు. రాష్ట్ర ఏర్పాటు సాధ్యం కాదనే సందేహాలను పటాపంచలు చేస్తూ తెలంగాణ సాకారమై, 11 ఏళ్లలో దేశానికి ఆదర్శంగా నిలిచింది'అని కేటీఆర్ పేర్కొన్నారు.

# భారత్‌తో బంధానికి అత్యధిక ప్రాధాన్యం

సెర్గియో గోర్ శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా సంతకం చేసిన చిత్రపటాన్ని మోదీకి బహూకరించారు. రక్షణ, వ్యాపారం, వాణిజ్యం, అరుదైన ఖనిజాలు వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై మోదీ, సెర్గియో చర్చించారు. ఆరు రోజుల పర్యటన నిమిత్తం సెర్గియో శనివారం ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. తొలుత భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తోపాటు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మోదీని కలుసుకున్నారు. సెర్గియోతో మా ట్లాడడం సంతోషంగా ఉందంటూ మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. అమెరికా రాయబారిగా ఆయన నేతృత్వంలో భారత్%-%అమెరికా సమగ్ర వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. భారత ప్రధాని నరేంద్ర మో దీ గొప్ప నాయకుడు, మంచి మిత్రుడు అంటూ డొ నాల్డ్ ట్రంప్ తరచుగా ప్రశంసిస్తుంటారని సెర్గియో గోర్ గుర్తుచేశారు. మోదీతో కీలక అంశాలపై చర్చించానని తెలిపారు. వరుస భేటీల అనంతరం ఆయన మీడియా మాట్లాడారు. రక్షణ, వాణిజ్యం, టెక్నాలజీ, ఖనిజాలు సహా ద్వైపాక్షిక వ్యవహారాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలో భారత్%-%అమెరికాలు మరింత సన్నిహితంగా మారడం ఖాయమని అన్నారు. ఇరుదేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నదే తన ఆకాంక్ష అని ఉద్ఘాటించారు.

# డిజిటల్ యుగంలో బాలికల భద్రతకు ప్రమాదం

### భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ ఆందోళన

న్యూఢిల్లీ: డిజిటల్ యుగంలో బాలికల భద్రత ప్రమాదంలో పడే పరిస్థితులు తలెత్తాయని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్ శనివారం ఆందోళన వెలిబుచ్చారు. ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులు, డీప్‌ఫేక్ వీడియోలు, వ్యక్తిగత డేటా దుర్వినియోగం వంటి సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. వీటి నియంత్రణకు ప్రత్యేక చట్టాల రూపకల్పన అవశ్యమని ఉద్ఘాటించారు. అలాగే విచారణా సంస్థలు, విధాన నిర్ణేతలకు ప్రత్యేక శిక్షణ అవసరమన్నారు. డిజిటల్ గవర్నెర్స్‌లో బాలికల రక్షణకు ప్రధాన ప్రాధాన్యత కల్పించాలని స్పష్టం చేశారు. యూనిసెఫ్ ఇండియాతో కలిసి జువెనైల్ జస్టిస్ కమిటీ (జేజేసీ) ఆధ్వర్యంలో 'భారతదేశంలో బాలిక రక్షణ%-% సురక్షిత, ప్రోత్సహక వాతావరణం' అనే అంశంపై ఇక్కడ జాతీయ వార్షిక భాగస్వామ్య సదస్సు జరిగింది.

# తెలంగాణలో 4 రోజుల పాటు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. శనివారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో... సోమవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# ఆమె అలా అనేసి ఉండొచ్చు..

### నోబెల్ దక్కకపోవడంపై స్పందించిన ట్రంప్

నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరీనా మచాడోకు ఆ గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. అయితే ఆమెకు గతంలో తాను పలు సందర్భాల్లో సహాయం చేశానని ట్రంప్ అన్నారు. అలాగే, తన నాయకత్వంలో ఏడు యుద్ధాలను ముగించానని.. అందుకోసమైనా తనకు నోబెల్ రావాల్సిందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. నోబెల్ శాంతి బహుమతి అందుకున్న వ్యక్తి ఇవాళ నాకు ఫోన్ చేశారు. మీ గౌరవార్థమే నేను ఈ బహుమతిని అందుకున్నానని, మీరు దీనికి అన్నివిధాల అర్హులు అని ఆమె నాతో అన్నారు. అప్పుడు.. అలాగైతే నాకే ఇవ్వండి అని మాత్రం నేను అనలేదు. కానీ, ఆమె అలా అనేసి ఉండొచ్చు.. అంటూ సరదా వ్యాఖ్యలు చేయడంతో అక్కడ నవ్వులు పూశాయి. మరియా కొరీనా మచాడోకు గతంలో ఎన్నోసార్లు నా సాయం అందుకుంది. వెనిజులా సంక్షోభ సమయంలో ఎంతో సహాయం చేశా. ఏదైతేనేం లక్షల మందిని రక్షించా.. అందుకు సంతోషంగా ఉంది" అని ట్రంప్ వైట్‌హౌజ్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే నోబెల్ వస్తుందని చెప్పారు. కానీ అది పెద్ద వ్యవహారం. అయినా నేను ఏడు యుద్ధాలు ఆపాను. అందుకోసమైనా తనకు నోబెల్ శాంతి బహుమతి వచ్చి ఉండాల్సిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. మచాడో తన నోబెల్ బహుమతిని వెనిజులా ప్రజలకు, ట్రంప్‌కు అంకితం ఇచ్చిన సంగతి తెలిసిందే. వెనిజులా ప్రజల బాధలకు, అలాగే మా ఉద్యమానికి ట్రంప్ ఇచ్చిన కీలక మద్దతుకు ఈ బహుమతిని అంకితం చేస్తున్నాను అంటూ ఎక్స్ ఖాతాలో ఆమె ఓ కృతజ్ఞత పోస్ట్ ఉంచారు. అయితే.. ట్రంప్‌నకు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంపై వైట్ హౌస్ భగ్గుమంది . నోబెల్ కమిటీ శాంతికంటే రాజకీయాలను ప్రాధాన్యంగా చూసింది అని విమర్శించింది. ఈ మేరకు వైట్ హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చెంగ్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. అధ్యక్షుడు ట్రంప్ మానవతావాది. ఆయనకు మంచి హృదయం ఉంది. కానీ, నోబెల్ కమిటీ శాంతికంటే రాజకీయాలను ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తుందని ఇది నిరూపించింది. అయినా కూడా ట్రంప్ శాంతి ఒప్పందాలు చేయడం, యుద్ధాలను ముగించడం, ప్రాణాలను రక్షించడం ఆపబోరు అని పేర్కొన్నారు.